ప్రజాశక్తి
గురువారం 19 సెప్టెంబర్ 2024
5
అనంతపురం

కుందుర్పిలో పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి- కుందుర్పి, శెట్టూరు, కళ్యాణదుర్గం

జిల్లాలో పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలా రైతులకు సహకారం అందిస్తామని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. బుధవారం ఆయన కుందుర్పి, శెట్టూరు, కళ్యాణదుర్గం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. శెట్టూరు మండలం యర్రబోరేపల్లి గ్రామంలో ఏఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో నాబార్డ్ వాటర్ షెడ్డుపై రైతులకు అవగాహన కల్పించారు. కుందుర్పి మండలం అప్పిలేపల్లి గ్రామ సమీపంలో రైతులు సాగు చేసిన ఐదు రకాల పంటలను పరిశీలించారు. కళ్యాణదుర్గం మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న కోల్డ్ స్టోరేజీ, కలెక్షన్, గ్రేడింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే రకమైన పంట పండించకుండా మామిడి, జామ, ఉసిరి, అల్లనేరేడు, సీతాఫలం చెట్లు నూరు ఎకరాలకు రైతులు సాగు చేయడం, వేరుసెనగ, కంది, అంతర పంటగా పెట్టడం అభినందనీయం అన్నారు. పంటల సాగులో రైతులు రసాయనక ఎరువుల వాడకాన్ని చాలా వరకు తగ్గించాలని సూచించారు. కలెక్టర్ ఆయా మండలాల్లో పర్యటించిన సందర్భంగా స్థానిక సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నేడు ఐఎబి

◆ సాగు, తాగునీటి అవసరాలపై చర్చ ◆ హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సాగునీటి సలహా మండలి (ఐఎబి) సమావేశం ఎట్టకేలకు గురువారం జరుగనుంది. ఈ మేరకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఎస్ఇ రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రుల పర్యటనలూ ఖరారు కావడంతో నేడు సమావేశం జరుగనుంది. ఈ ఏడాది తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26 టిఎంసిలు వచ్చే అవకాశముందని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో పది టిఎంసిలు తాగునీటి అవసరాలకుగానూ తక్కినవి సాగునీటికి అవసరాలకు అని ప్రతిపాదించారు. లక్ష ఎకరాల ఆయకట్టుకు ఆరుతడికి ప్రతిపాదించారు.

ముందస్తు సమాచారమేదీ.?

సాగునీటికి కేటాయింపులు అయితే అధికారులు ప్రతిపాదనలను ముందుగానే చేసినప్పటికీ ఏ కాలువకు ఎప్పుడు నీటిని విడుదల చేస్తారన్న దానిపై ఖరీఫ్ ముగుస్తున్నా తేదీలు ఖరారవలేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, గుంతకల్లు బ్రాంచ్ కాలువలకు జులై, ఆగస్టు నెలల్లోనే వదిలారు. దీంతో ఎగువనున్న రైతులకు పెద్దగా సమస్య రాలేదు. దిగువనున్న మిడ్‌పెన్నార్ ఉత్తర, దక్షిణ కాలువల కిందనున్న ఆయకట్టు రైతులకు మాత్రం అయోమయంలో నెట్టేశారు. పంట పెట్టుకోవాలో లేదో తెలియని అయోమయంలో పడ్డారు. ఎందుకంటే నీరు ఇస్తారో లేదో అన్నది ఇప్పటి వరకు స్పష్టతనివ్వలేదు. ఇక సీజన్ ముగుస్తున్న సమయంలో ఐఎబి సమావేశం నిర్వహించి తేదీలు ప్రకటిస్తే పంటల సాగు ఎలా సాధ్యమన్న ప్రశ్న రైతుల నుంచి వ్యక్తమవుతోంది. ఈ కాలువల కింద సుమారు 38 వేల ఎకరాలకు ప్రతిపాదించారు. సీజన్ ముగిసాక తేదీలు ప్రకటిస్తే పెద్దగా ప్రయోజనం ఉండదన్న విమర్శా వ్యక్తమవుతోంది.



హంద్రీనీవా పరిస్థితీ అంతే...

హంద్రీనీవా కింద ఎటా ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీరొస్తోంది. వచ్చిన నీటి వినియోగంపై ఏ ప్రణాళిక ఉండటం లేదు. ఈసారి ఇప్పటి వరకు 3.8 టిఎంసిల వరకు నీరొచ్చింది. దీని వినియోగంపై సాగునీటి సలహా మండలి సమావేశంలోనూ చర్చ ఉండటం లేదు. బలమున్న వారికే నీరన్నట్టుగా నేతల ఒత్తిడి అనుగుణంగా కేటాయింపులు జరుపుతున్నారు. దీని కింద ఆయకట్టును ఇప్పటికీ స్థిరీకరించలేదు. ఎందుకంటే పంట కాలువల నిర్మాణం పూర్తవకపోవడంతో వచ్చిన నీళ్లను చెరువులకు మళ్లిస్తున్నారు. ఈ మళ్లింపులపై ఎటువంటి మదింపుల్లేవు.

కాలువల పరిస్థితి దయనీయం

అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాకు సాగునీటిని అందించే పంట కాలువల పరిస్థితి దయనీమంగా ఉంది. ప్రధానంగా తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ తక్షణ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. దీనికి రూ.30 కోట్లు అవసరం అవుతాయి. ఈ నిధులను గడిచిన ఐదేళ్లుగా విడుదల చేయలేదు. హంద్రీనీవా వెడల్పు పనులనూ ఆపేశారు. నేడు జరుగుతున్న ఐఎబిలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొంటున్నందున ఆయన ఈ అంశాలను పరిశీలిస్తే బాగుంటుందనే అభిప్రాయం జిల్లా రైతుల నుంచి వ్యక్తం అవుతోంది.

డ్వామా ఇన్‌ఛార్జి పీడీగా పి.విజయలక్ష్మి

ప్రజాశక్తి అనంతపురం కలెక్టరేట్

పి.విజయలక్ష్మి

అనంతపురం జిల్లా డ్వామా ఇన్‌ఛార్జి పీడీగా పి.విజయలక్ష్మిని నియామిస్తూ కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న పీడీ వేణుగోపాల్ రెడ్డిని మాతశాఖకు బదిలీ చేస్తూ గత వారంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో డ్వామా జిల్లా కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సీనియర్ డిఎల్ డిఒ పి.విజయలక్ష్మిని ఇన్‌ఛార్జి పీడీగా నియమించారు. గతంలో ఈమె మెప్మా పీడీగా, ఐసిడిఎస్ పీడీగా పనిచేశారు. కరోనా సమయంలో కూడా మంచి సేవలు అందించి జిల్లా అధికారుల మన్ననలను పొందారు. నూతన ఇన్‌ఛార్జి పీడీగా బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మికి ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

నేటి నుంచి ఆఖరి మ్యాచ్‌లు

ఆర్డీటీ మైదానంలో సూర్యకుమార్ సాధన

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్డీటీ మైదానంలో సాధన చేస్తున్న సూర్యకుమార్ యాదవ్

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా ఏ, బీ, సీ, డీ టీమ్ క్రీడాకారులు బుధవారం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ప్రాక్టీసు ముమ్మరంగా చేశారు. దీంతో స్పోర్ట్స్ విలేజ్‌లో ఆటగాళ్ల సందడి నెలకొంది. ఇండియా స్టార్‌బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు. సూర్యతో పాటు మయాంక్ అగర్వాల్, అభిమన్య ఈశ్వరన్, ముషీర్ ఖాన్, తనూష్ కోటియన్, రింకూ సింగ్, కెఎస్.భరత్ తదితర క్రీడాకారులు నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీసులో నిమగ్నమయ్యారు. దులీప్ ట్రోఫీ విజేతగా నిలిచేందుకు జట్లు పోటాపోటీగా తలపడనున్నాయి.

నేడు గార్మెంట్స్ ఉత్పత్తిదారులతో సమావేశం

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని నేతాజీ రోడ్డులో ఉన్న రెడీమేడ్ గార్మెంట్స్ యజమానుల సంక్షేమ భవనంలో నగురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంసిఎల్ఎస్(లీన్) సమావేశం నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ లోని జాతీయ ఉత్పాదక మండలి డిప్యూటీ డైరెక్టర్ వి.సంజన్న బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ, జాతీయ ఉత్పాదక మండలి అనంతపురం జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయదుర్గం రెడీమేడ్ గార్మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) శాఖ నిధులతో ఎంసిఎల్ఎస్(లీన్) సమావేశం నిర్వహిస్తుందన్నారు. ఆ సమావేశంలో చేనేత, జౌళి, పరిశ్రమలు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని పథకం ప్రయోజనాలు, సబ్సిడీ వివరాలు వెల్లడిస్తారన్నారు. గార్మెంట్స్ ఉత్పత్తిదారులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు తమ పరిశ్రమ నేమ్ బోర్డుతో సాఫ్ట్ కాపీ వెంట తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు రెడీమేడ్ గార్మెంట్స్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ 8074600098, జాతీయ ఉత్పాదక మండలి ప్రతినిధి రవితేజ 9398633050లను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మధు ఎంపిక

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

జి.మధు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని పిల్లలపల్లి గ్రామానికి చెందిన నాగరాజు, నారాయణమ్మ దంపతుల కుమారుడు జి.మధు ఎంపికైనట్లు పిఇటి శ్రీనివాసులు, కోచ్ ఇబ్రహీం తెలిపారు. మధు జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ అండర్-23 విభాగంలో లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. త్వరలో గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెక్స్ పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. మధు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిఇటి శ్రీనివాసులు, కోచ్ ఇబ్రహీం తనకు అండగా నిలిచారన్నారు. తాను ఆరుసార్లు రాష్ట్రస్థాయిలో సత్తా చాటానని తెలిపారు.

జగనన్న లే అవుట్లలో పేరు మార్పు సరికాదు

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

వైసిపి హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న లే అవుట్లలో కాలనీల పేర్లు తొలగించడం సరి కాదని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన సర్పంచుల మీద కక్ష సాధింపు చర్యలు, వేధింపులు మానుకోవాలని హితవు పలికారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం పార్టీ పట్టణ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. విశ్వ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టి వంద రోజులైనా ఎన్నికల హామీలు అమలులో కాలయాపన చేస్తుందన్నారు. జిల్లాలోనే ఉరవకొండ పట్టణంలో ఎక్కువ ఇళ్లు నిర్మించిన చరిత్ర ఉందన్నారు. అయితే జగనన్న కాలనీలు పేర్లు తీసేసి మంత్రి పయ్యావులకేశవ్ పేరు పెట్టాలని టిడిపి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేసి అధికార బలంతో సర్పంచులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 700 మెడికల్ సీట్లు తేవడానికి కృషి చేస్తే ఇప్పటి ప్రభుత్వం ఆ సీట్లు రాకుండా అడ్డుకోవడం ఘోరమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను ప్రయివేటు సంస్థలకు అప్పజెప్పాలని చూడడం శోచనీయమన్నారు. డాక్టర్ చదవాలనుకున్న విద్యార్థుల ఆశలు నెరవేర్చాలని కోరారు. సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసీలు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

"ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్" (ఐఎస్‌టిఈ) రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సుదర్శరావు, రంగజనార్ధన

అక్టోబర్ 25న ఐఎస్‌టి అవార్డుల ప్రదానం

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శన రావు

ప్రజాశక్తి- అనంతపురం

జాతీయస్థాయిలో ఐఎస్‌టిఈ ఆధ్వర్యంలో అత్యధిక ఇన్స్టిట్యూషనల్ మెంబర్ షిప్ సాధించడం అభినందనీయమని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు తెలియజేశారు. బుధవారం నాడు అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో "ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్" (ఐఎస్‌టిఈ) రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశాన్ని ఆచార్య జి.రంగ జనార్ధన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుదర్శన రావు మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిలో అత్యధికంగా ఇన్స్టిట్యూషనల్ మెంబెర్ షిప్ చేసినందుకు ఎపి ఐఎస్‌టిఇ సెక్షన్‌కు జాతీయ అవార్డు రావడం అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి కళాశాల, ఉపాధ్యాయ, విద్యార్థులకు సంబంధించి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభను కనబరచిన వారిని ఎంపిక చేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అక్టోబర్ 25వ తేదీన కర్నూలు జిల్లా పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతాయని సాఫ్ట్‌వేర్ డెవలెప్‌మెంట్ డైరెక్టర్ బి.ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి.రవీంద్ర బాబు, డా॥టిఎస్ఎస్.బాలాజీ, ఎల్.శివ ప్రసాద రెడ్డి, డా॥కె.విజయ భాస్కర్, జెవిఎన్.రాజు, యూనివర్సిటీ డైరెక్టర్ పిఆర్.భానుమూర్తి పాల్గొన్నారు.

సహకార సంఘాల్లో నిధుల గోల్‌మాల్

◆ రైతుల రెన్యువల్ వడ్డీ నగదు స్వాహా
◆ లబోదిబోమంటున్న రైతన్నలు
◆ విచారణను సైతం తొక్కిపెట్టే కుట్ర

ప్రజాశక్తి-కదిరి టౌన్

సకాలంలో వర్షాలు కురవక పెట్టిన పెట్టుబడులు చేతికందక వ్యవసాయం జూదంలో రైతులు కొట్టు మిట్టడుతూ అప్పుల ఉబిలో కూరుకుపోతున్నారు. ఇలాంటి సమయంలో పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆశ్రయిస్తున్నారు. ప్రయివేటు వ్యక్తుల అయితే ఇబ్బందులకు గురి చేస్తారని సహకార సంఘాల్లో రుణం తీసుకుంటే అక్కడ కూడా ఇబ్బందులు తప్పడం లేదు. కదిరి సహకార సంఘాల్లో కొందరు సిబ్బంది చేతివాటం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. సహకార సంఘాల్లో సిబ్బంది, గతంలో సొసైటీ డైరెక్టర్లు కుమ్మెక్కై నిట్టనిలువు దోపిడీ చేసినట్లు రైతులు వాపోతున్నారు. గతేడాది తీసుకున్న రుణం రెన్యువల్ కోసం గత మే నెలలో వడ్డీ చెల్లించినా సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శించి సకాలంలో రెన్యువల్ చేయలేదు. దీంతో రైతులకు అదనపు వడ్డీ భారం పడడమే కాకుండా, కొత్త రుణం మంజూరు కావడం లేదు.

కదిరి డివిజన్‌లోని కదిరి రూరల్ మల్లయ్యగారిపల్లిలో 10, గొల్లొల్లచెరువు, నల్లచెరువు ఎస్.మొలకల పల్లిలో 36, తలుపుల, నబులపులకుంట మండలంలో 28 మంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో వ్యవసాయ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వారు తీసుకున్న పంట రుణాలు రెన్యువల్‌కు సంబంధించి సకాలంలో గత మే నెలలో వడ్డీ చెల్లించారు. ఇక్కడే సమకార సిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. రైతుల నుంచి తీసుకున్న వడ్డీ సొమ్ముకు సంబంధించి రశీదు ఇచ్చి ఆ మొత్తం సహకార సంఘానికి చెల్లించకుండా వారే స్వాహా చేసినట్లు సమాచారం. రైతులకు కంటితుడుపుగా అప్పట్లో కంప్యూటర్లో రెన్యువల్ చేసినట్లు చూపించారు. వాస్తవంగా రైతుల వడ్డీ తీసుకున్న సిబ్బంది రెన్యువల్‌కు జమ చేయకుండా వాడేసుకున్నట్లు తెలుస్తోంది. వడ్డీ చెల్లించినా కూడా రెన్యువల్ బకాయి ఉన్నట్లు చూపించడంతో రైతులు లబోదిబో మంటున్నారు.

విచారణను తొక్కిపెట్టే కుట్ర

సహకారం సంఘంలో నెలకొన్న గోల్‌మాల్ వ్యవహారం తెలుసుకున్న కొందరు రైతులు సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు నెలన్నర క్రితం విచారణ అధికారిని నియమించారు. విచారణ అధికారిని నియమించినప్పటికీ తమ బాగోతం బయట పడుతుందన్న ఆలోచనతో కిందిస్థాయి సిబ్బంది విచారణ అధికారికి ఏమాత్రం సహకరించనట్లు సమాచారం. చేసేది లేక విచారణ అధికారి సైతం మిన్నకుండిపోయారు. ఇలా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య, అవినీతి వ్యవహారంతో ఈ ఏడాది రైతుల రుణాలు రెన్యువల్ కాలేదు. ఈ ఏడాది పెట్టుబడి సాయం కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆశ్రయిస్తే గత ఏడాది తీసుకున్న రుణానికి రెన్యువల్ కానందును కొత్త రుణం మంజూరు చేసేది లేదని అక్కడి అధికారులు తేల్చి చెబుతున్నారు. తాము వడ్డీ చెల్లించామని రైతులు ప్రశ్నిస్తున్నా వారి బాధను పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సహకారం సంఘం అవినీతి గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని బాధిత రైతులు కోరుతున్నారు.

మేధస్సు పెంచేలా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

జెఎన్‌టియు ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో మాట్లాడుతున్న విద్యార్థిని

ప్రజాశక్తి- అనంతపురం

యువత మేధస్సుకు పదును పెట్టేందుకు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఉపయోగ పడుతుందని అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2024ను ఇంజినీరింగ్ కళాశాల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిత్వ శాఖ, కేంద్రీయ మానవ వనరుల శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి ప్రతి సంవత్సరం వివిధ సబ్జెక్టుల్లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌ను నిర్వహిస్తారని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు నేటి తరాల యువత మేధస్సును ప్రోత్సహించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయికి పోటీ పడేలా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించు కోవాలని తెలియ జేశారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో 34 ప్రాజెక్టు టీమ్‌లు, వారి ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి డా॥ జి.మమత, డా॥బి.ఓంప్రకాశ్, కోఆర్డినేటర్లుగా, న్యాయ నిర్ణేతలుగా పి.రమణ రెడ్డి, ఆర్. రాజ శేఖర్, డా॥ఎం. రామశేఖర రెడ్డి, సి. శోభాబిందు, ఎస్.చంద్ర మోహన్ రెడ్డి, డా॥ఎం.కళ్యాణ్ కుమార్ వ్యవహరించారు.

పనుల పర్యవేక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలోని అన్ని సచివాలయాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ ఆయా పంచాయతీల పరిధిలో జరిగే పైపులైన్ లీకేజీలు, కాలువల పారిశుధ్య పనులను తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఈఓఆర్‌డి విజయశేఖర్ నాయుడు తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న తాగునీటి పైపు లైన్ మరమ్మతు పనులను ఇంజినీర్లు దగ్గరుండి పరిశీలించాలని తెలియజేశారు. రెండు రోజుల క్రితం మండల కేంద్రంలో పైపు లైన్ పనులు చేయించగా మళ్లీ పైపులు లీకేజీ అవుతున్నాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

జగన్‌ను కలిసిన ఎల్ఎం.మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

జగన్‌తో ఎల్ఎం

కళ్యాణ దుర్గం సీనియర్ వైసీపీ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్ రెడ్డి బుధవారం నాడు అమరావతిలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భగా అనంతపురం జిల్లా రాజకీయ పరిస్థితులపై ఇద్దరూ చర్చించారు.

పోలీసు లాంఛనాలతో ఎఆర్ ఎస్ఐకు అంత్యక్రియలు

అనంతపురం క్రైం : అనారోగ్యంతో మతి చెందిన ఏఆర్ ఎస్ఐ బి.నాగరాజు అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఆయన మృతిపై ఎస్పీ పి.జగదీష్ విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ జి.మునిరాజ, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ నాగరాజు

అనంత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నాగరాజు

అనంతపురం కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఉన్న పీవీవీఎస్.మూర్తి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. వైజాగ్ రీజియన్‌లో మున్సిపల్ ఆర్‌డిగా పని చేస్తున్న నాగరాజు బదిలీపై అనంతపురం వచ్చారు. ఈయన గతంలో అనంతపురం మున్సిపల్ ఆర్‌డిగా పని చేశారు.

హెచ్ఎల్‌సి కెనాల్ ద్వారా నీటిని అందించాలి

మాజీ మంత్రి సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో పంట సాగు చేసిన రైతులకు హెచ్ఎల్‌సి కెనాల్ ద్వారా సాగునీటిని అందించాలని మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతం అనంతపురం జిల్లా తీవ్రంగా నష్టపోతుందన్నారు. హెచ్ఎల్‌సి ద్వారా వచ్చే సాగు,తాగు నీటి వినియోగం కోసం రాష్ట్ర సరిహద్దుల్లో కాలువ ఆధునీకరణ పనులు చేపట్టాలన్నారు. కెనాల్‌లో నాలుగు వేల క్యూసెక్కులు ప్రవహించే విధంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి, హంద్రీనీవా నీరు వినియోగించుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత

మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

పారిశుద్ధ్యం పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని అంబేద్కర్ నగర్‌లో మురుగు కాలువల శుభ్రత, అపరిశుభ్ర ప్రాంతాల్లో చేపట్టిన స్ప్రేయింగ్ కార్యక్రమాలను నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. మేయర్ వసీం మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుభ్రతపై డ్రైవ్ జరిగిందన్నారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాలు, రహదారులు, మురుగు కాలువలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్యం చర్యలు చేపట్టారని ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. అందరి సహకారంతోనే నగరంలో పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. అనంతపురం నగరాన్ని స్వచ్ఛత ర్యాంకుల్లో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రలేఖ,కమల్ భూషణ్,ఎంహెచ్‌ఓ విష్ణుమూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమలతో పాలిటెక్నిక్ కళాశాల ఒప్పందాలు

ఉరవకొండ : విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికే సాంకేతిక పరిశ్రమల యాజమాన్యంతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు మండలంలోని చిన్నముష్టూరులో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అష్రఫ్ అలీ తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం వివిధ పరిశ్రమల యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఉరవకొండలోని ఇంటర్నేషనల్ ట్రాన్స్‌ఫార్మర్స్ అధినేత శ్రీధర్, ఎలైట్ పాక్ అధినేత ఎం.రోహిత్, అనంతపురంలోని షోగి ఇంజినీర్స్ అధినేత సాయి ప్రకాష్, ఎఫెండి ఇన్‌ఫ్రా అధినేత హర్షితలతో ఎంఒయు కుదుర్చుకున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ ఒప్పందంతో కళాశాల విద్యార్థులకు, పరిశ్రమల యాజమాన్యాల మధ్య చక్కటి సమన్వయం ఏర్పడుతుందన్నారు. ఉద్యోగావకాశాలు, పరిశ్రమల సందర్శన, పరిశ్రమలలో శిక్షణ సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలోని ఈఈఈ శాఖ అధిపతి సురేష్‌బాబు, డిపిఒ అలీహఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఒయు పత్రాలు చూపుతున్న ప్రిన్సిపల్

బలవంతపు పన్ను వసూళ్లు ఆపండి

రాయదుర్గం : పట్టణంలోని మటన్ మార్కెట్ వేలం పాటదారుల నుంచి బలవంతపు పన్ను వసూళ్లు, వేధింపులు ఆపాలని అరే కటిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. సంఘం ప్రతినిధులు ఆనందరావు, శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలో మటన్ మార్కెట్ లేనప్పటికీ వేలం పాటదారుడు వచ్చి అడిగినప్పుడు జీవానికి రూ. 15 చొప్పున రుసుము చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే మటన్ మార్కెట్ నిర్మిస్తామని అధిక మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలని పాటదారుడు కోరగా అతడి వేధింపులు భరించలేక తాము దుకాణాలు తెరవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కమిషనర్ వేలం పాటదారుని పిలిపించి మాట్లాడతానని, నిబంధనల మేరకే రుసుము చెల్లించాలని, మటన్ మార్కెట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణంలో మటన్ మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉర్దూ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉర్దూ అతిథి అధ్యాపక(గెస్ట్ లెక్చరర్) పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ దండు విజయభాస్కర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉర్దూ భాషలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కనీసం 50 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

20, 21తేదీల్లో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

బ్రహ్మసముద్రం : మండలంలోని అన్ని పాఠశాలల బాల బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ ఓబుళపతి, హెచ్‌ఎం చంద్రమౌళి, పిఇటి ఇబ్రహీం తెలిపారు. బ్రహ్మసముద్రంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ బాలికలు, 21వ తేదీ బాలురకు స్థానిక జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహిస్తామన్నారు. అండర్-17, అండర్-14 విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, తదితర అంశాల్లో పోటీలు నిర్వస్తామన్నారు. ఇందులో గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. వివరాలకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సిఆర్పీలు, ఎంఆర్‌సి కేంద్రంలో సంప్రదించవచ్చు అన్నారు.

జెవివి ఆధ్వర్యంలో చెకుముఖి టెస్టులు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల్లో భాగంగా మండల వ్యాప్తంగా 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముఖి ట్యాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు జెవివి మండల కన్వీనర్ చనమలప్ప బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. సమాజంలో జరిగే మూఢ నమ్మకాలపై విద్యార్థి దశ నుంచే పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కావున ప్రతి విద్యార్థి ఈ పరీక్ష రాయడం దేశ భవిష్యత్‌కు తొలిమెట్టు అన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని ప్రతి విద్యార్థి చేత ఈ పరీక్ష రాయించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ పాఠశాల స్థాయిలో, అక్టోబర్ 1వ తేదీ మండల స్థాయిలో, అక్టోబర్ 27వ తేదీ జిల్లా స్థాయిలో, నవంబర్ 9వ తేదీ రాష్ట్ర స్థాయిలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 77003 96609ను సంప్రదించవచ్చు అన్నారు.

నేడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

అనంతపురం రూరల్ : నగరంలోని పాతూరు, బళ్లారి రోడ్డు, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్లను గురువారం ప్రారంభిస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటన వెలువడింది. అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి నాణ్యమైన భోజనం రూ. 5 కే అందజేస్తారని తెలిపారు.

తలనీలాల వేలం

గుత్తి : మండలంలోని తొండపాడు శ్రీబొలికొండ రంగనాథస్వామి ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు సమర్పించే తలనీలాల సేకరణకు బుధవారం నిర్వహించిన వేలం పాట ద్వారా రూ. 1.82 లక్షల ఆదాయం సమకూరింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.నాగేంద్రుడు సమక్షంలో ఆలయ ఆవరణలో నిర్వహించిన వేలం పాటలో రూ. 20వేలు చెల్లించి ఆరుగురు వేలంలో పాల్గొన్నారు. పోటాపోటీగా జరిగిన వేలంలో అదే గ్రామానికి చెందిన లక్ష్మీదేవి రూ. 1.82 లక్షలకు వేలం పాట దక్కించుకున్నారు. గతేడాది రూ. 1.80 లక్షలకు వేలం పాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు రంగస్వామి రెడ్డియాదవ్, మద్దిలేటి, శంకర్ పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వేలం పాట నిర్వహిస్తున్న ఈవో నాగేంద్రుడు

సిఎం చంద్రబాబుకు విరాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతయ్య, తదితరులు

సిఎం సహాయ నిధికి విరాళాలు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గం నుంచి సిఎం సహాయ నిధికి రూ. 8.20 లక్షల డిడి, చెక్కులను బుదవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సిఎం చంద్రబాబుకు అందజేశారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి నియోజక వర్గానికి చెందిన పలువురు దాతలు ముందుకొచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగా గార్మెంట్స్ అసోసియేషన్ రూ.3 లక్షలు(డిడి), పలువురు పరిశ్రమల యజమానులు సాయం అందించారన్నారు. నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే సిఎం చంద్రబాబుకు రూ. 8.20 లక్షలను డిడి రూపంలో అందజేశారు. కార్యక్రమంలో రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టంకశాల హనుమంతు, ఉపాధ్యక్షులు కెబి.మురళీకృష్ణ, కార్యదర్శి బిసా శ్రీనివాసులు, జి.నాగేంద్ర ప్రసాద్, మాంత శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు జీన్స్ ప్యాంట్ల వితరణ

విజయవాడలోని అజిత్‌సింగ్ నగర్‌లో వరద బాధితులకు అక్కడి ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 5వేల రాయదుర్గం జీన్స్ ప్యాంట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాయదుర్గం రెడీమేడ్ గార్మెంట్స్ అధ్యక్షుడు టంకశాల హనుమంతు, ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సిప్లాన్ డ్రగ్స్ అధినేత రూ. 10 లక్షల విరాళం

అనంతపురం రూరల్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం బుధవారం సిప్లాన్ డ్రగ్స్ అధినేత రాళ్లపల్లి అనంతయ్య సిఎం సహాయ నిధికి రూ. 10 లక్షల విరాళం ప్రకటించారు. ఆ చెక్కును మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో కలిసి విజయవాడలో సిఎం చంద్రబాబుకు అందజేశారు.

పరిటాల ట్రస్ట్ రూ.5 లక్షల సాయం

అనంతపురం కలెక్టరేట్ : విజయవాడలో వరద బాధితులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ సాయం ప్రకటించింది. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత తమ వంతుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజయవాడ వరద బాధిత ప్రాంతాల్లో మూడు రోజుల పాటు పర్యటించి బాధితులకు బాసటగా నిలిచారు. నిత్యావసరాల పంపిణీ చేయడమే కాకుండా కాలనీలు శుభ్రం చేసే కార్యక్రమాల్ని పర్యవేక్షించారు.

అనధికారికంగా టపాసులు విక్రయిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-తాడిపత్రి

అనధికారికంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని పట్టణ సిఐ సాయి ప్రసాద్ హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలో అనధికారి కంగా బాణసంచా విక్రయిస్తున్న దుకాణాలు, జనరల్ స్టోర్స్‌పై బుధవారం పోలీసులు దాడులు చేశారు. రెండు దుకాణాల్లో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచగా ఆ సరుకును సీజ్ చేశారు. అనంతరం పలు దుకాణాల యజమానులతో సిఐ అర్బన్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నోటీసులు కూడా అందజేశారు.

యాడికి : పట్టణంలో అక్రమంగా బాణసంచా విక్రయిస్తున్న దుకాణాలపై బుధవారం సిఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకొని దుకాణ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. యాడికి పట్టణంలో కానీ, గ్రామాల్లో కానీ ఎవరైనా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పేకాట, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సహించేది లేదన్నారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శివ, కానిస్టేబుళ్లు హరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్టోర్‌లో సోదాలు చేస్తున్న సిఐ, పోలీసులు

ఎన్‌ఆర్ కాలనీ-1లో పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్ఆర్ కాలనీ-1 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఒ ధనలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బిఎన్.శ్రీదేవి హాజరయ్యారు. పిడి శ్రీదేవి సిడిపిఒ ధనలక్ష్మి, సూపర్‌వైజర్ ఎన్.భారతితో కలిసి గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. పిడి మాట్లాడుతూ గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, అప్పుడు తల్లితో పాటు శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అలాగే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిడిపిఒ ధనలక్ష్మి వెయ్యి రోజుల సంరక్షణ గురించి చిన్నపిల్లల తల్లులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎ.శశికళ, డి.బీబీ, బి.లతమ్మ, డి.హుస్సేన్‌బి, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం గురించి వివరిస్తున్న ఐసిడిఎస్ అధికారిణులు

పంట కాలువల పరిశీలన

ప్రజాశక్తి-పామిడి

పట్టణంలో కబ్జాకు గురైన పలు పంట కాలవలను బుధవారం ఇరిగేషన్ శాఖ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక కొండాపురం రోడ్డులో ఉన్న శ్రీపురం టౌన్ షిప్ వెంచర్ ప్రాంతంలో నిర్మించిన చీమల వాగు కాలువలను సైతం కబ్జా చేసి వెంచర్ వేసినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. కాగా తమ పరిశీలనలో వర్షం వచ్చినప్పుడు కొండల నుంచి వర్షం నీరు, ఇతర వాగులు, వంకల నుంచి వచ్చే నీరు పోవడానికి వీలు లేకుండా కాలువలు పూడ్చి వేసినట్లు గుర్తించామని, వాటిని సర్వే చేయించి సరి చేస్తామని తెలిపారు. కాలువలు ఆక్రమించిన వారిపై చర్యల కు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని చిన్న నీటిపారుదల శాఖ ఎఇఒ గురుప్రసాద్ తెలిపారు. అనంతరం వారు గులిగి సుబ్బయ్య కాలువ, పెద్ద కాలువ, గంగిరెడ్డి కాలువలను పరిశీలించారు. వీరి వెంట ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి ఎంసి.సుంకన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమార్ ఉన్నారు.

చీమల వాగును పరిశీలిస్తున్న అధికారులు

మొక్కలు నాటి పరిరక్షించాలి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

పర్యావరనం పరిరక్షణ కోసం మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిడిపి రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, ఎస్ఐ నబిరసూల్ పిలుపునిచ్చారు. మండలంలోని గోనేహాల్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వారు మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి వారి పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలు, చెట్లు, అడవుల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ వారి ఇళ్ల వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు


మొక్క నాటుతున్న కేశవరెడ్డి, ఎస్ఐ నబిరసూల్

బదిలీ కమిషనర్ మూర్తికి ఘన సన్మానం

ప్రజాశక్తి -అనంతపురం కార్పొరేషన్

బదిలీపై మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టరేట్‌కు వెళ్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిఎస్.మూర్తిని బుధవారం పురప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మూర్తి పదేళ్లగా అనంతపురం నగర ప్రజలకు మున్సిపల్ రీజినల్ డైరెక్టర్‌గా, కమిషనర్‌గా సేవలందించారని, నగర అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన నగర పాలక సంస్థలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, రంగాచారి, సీసాల శీన, మాజీ కోఆప్షన్ సభ్యులు కృష్ణకుమార్, మున్వర్, సీనియర్ నాయకులు నారాయణస్వామి యాదవ్, మణికంఠ బాబు, రాజు, కాకర్ల ఆది, టైలర్ శీన, రజాక్, డిష్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

బదిలీ కమిషనర్ మూర్తిని సన్మానిస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

ఉరవకొండ : విద్యుత్ కేబుల్ మరమ్మతులు చేస్తుండగా షాక్‌కు గురై కౌలు రైతు మృతి చెందిన విషాద సంఘటన బుధవారం మండలంలోని పెన్నహోబిలంలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని మోపిడి గ్రామానికి చెందిన రైతు నరసింహులు(45) పెన్నహోబిలం సమీపంలో వ్యవసాయ భూమి కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం పొలానికి నీరు కట్టేందుకు వెళ్లగా వ్యవసాయ మోటారు పని చేయలేదు. దీంతో దానికి సంబంధించిన కేబుల్ మరమ్మతులు చేస్తున్న సమయంలో ఉన్నఫళంగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నరసింహులు 9 ఎకరాలు కౌలుకు తీసుకొని వేరుశనగ, వరి పంటలు సాగు చేస్తున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో మోపిడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి డిమాండ చేశారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హోండా షోరూంలో చోరీ

కణేకల్లు : స్థానిక ముబీనా హోండా షోరూంలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. షో రూమ్ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇద్దరు దొంగలు చాకచక్యంగా కుడివైపున ఉన్న షట్టర్‌ను పగలగొట్టి రూ. 2 లక్షల నగదు ఎత్తుకెళ్లారని షోరూం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగమధు క్లూస్ టీం చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాయదుర్గం రూరల్ : మండలంలోని ఆవులదట్ల జడ్పీ హైస్కూల్ సమీపంలో ఉన్న చిల్లర దుకాణంలో చోరీ జరిగినట్లు బాధితుడు తెలిపాడు. రేకుల షెడ్డులో తిప్పేస్వామి చిల్లర దుకాణం నిర్వహిస్తున్నాడు. బుధవారం ఉదయం దుకాణం తెరిచి చూడగా రేకును కత్తిరించి దొంగతనం చేసినట్లు గుర్తించాడు. రూ. 4500 నగదు, రూ. 12వేల విలువచేసే సిగరెట్ పెట్టెలు, ఇతర సామగ్రి దొంగిలించినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

రేషన్ బియ్యం పట్టివేత

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలంలోని హిర్దేహాల్ గ్రామ సమీపంలోని వంకలో అక్రమంగా నిల్వ ఉంచిన 210 చౌక డిపో బియ్యం ప్యాకెట్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు డి.హీరేహాల్ ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు వంకలో తనిఖీలు చేయగా బియ్యం బస్తాలు లభ్యమైనట్టు తెలిపారు. ఇవి హీరేహాల్ గ్రామానికి చెందిన మారేష్‌కు చెందినవిగా గుర్తించి నట్లు ఎస్ఐ తెలిపారు. బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'పల్లె'కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అనంతపురం

జన్మదినం కేక్ కట్ చేస్తున్న పల్లె రఘునాథరెడ్డి

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పల్లెకు శుభాకాంక్షలు చెప్పడానికి ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బాలాజీ, పివికెకె, విద్యాసంస్థలు, సప్తగిరి పాఠశాల ఉద్యోగులు, సిబ్బంది భారీగా తరలివచ్చారు. ఆయనకు పూలబొకేలు ఇచ్చి కేక్ కట్ చేయించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. నగర శివారులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు, యాజమాన్య ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది పల్లెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేయించారు. అంతకుముందు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పివికెకె ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్‌రెడ్డి, పల్లె వియ్యంకుడు శంకర్‌రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్యరాణి, కుటుంబ సభ్యులు పల్లెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పివికెకె కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, బండి రమేష్‌బాబు, శర్మ, మనోహర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, సంతోష్‌కుమార్‌రెడ్డి, బాషా, ధనుంజయ రెడ్డి, రెవెన్యూ విశ్రాంత అధికారి వెంకటేష్, మేనేజర్ బాషా పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగించాలని వినతి

రాయదుర్గం : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డిగ్రీ మెగా సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించాలని భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్ఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగి శివ యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం హర్షణీయమని, ఉపాధి కోసం వలస వెళ్లిన విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వర్సిటీ అధికారులు పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగించాలని శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయిస్వామి కోరారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-పామిడి

ప్రభుత్వ భూములను ఆక్రమించడం, పట్టా పొందకనే ప్రభుత్వ భూముల్లో ప్రవేశించడం చట్ట రీత్యా నేరమని తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. పామిడి-కొండాపురం రోడ్డు పక్కన కొండ పోరంబోకు భూమిలో అక్రమంగా వేసుకున్న తాత్కాలిక గుడిసెలను తొలగించినట్లు ఆయన తెలిపారు. పామిడి గ్రామ సర్వే నెం.1లో ఉన్న కొండ పోరంబోకు భూమిలో సమీప గ్రామాల ప్రజలు సుమారు 50 మంది తాత్కాలిక గుడిసెలు వేసుకున్నారని, ఇవన్నీ అక్రమ నిర్మాణాలే అని తెలిపారు. వాటిని తొలగించాలని ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామని, తొలగించని పక్షంలో పోలీసుల సహకారంతో తొలగిస్తామన్నారు. ఇకపై ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. కొందరు స్వార్థపరులు ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని డబ్బు తీసుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

గ్రామాల్లో 'ఉపాధి' పనులు చేపట్టండి : ఎంపిడిఒ

పుట్లూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పనులు చూపాలని ఎంపి డిఒ యోగానందరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవా రం నిర్వహించిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలని, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని టిఎలకు ఎంపిడిఒ సూచించారు. సమావేశంలో ఎపిఒ కేశవులు, టిఎలు, బిఎఫ్టీలు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధికారికి సన్మానం

పుట్లూరు : ప్రాంతీయ పశువైద్యశాల, పుట్లూరు, యల్లనూరు మండలాలకు చెందిన సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.మల్లారెడ్డి కొంతకాలంగా డిప్యుటేషన్‌పై విజయవాడ పశుసంవర్ధకశాఖ ప్రధాన కార్యాల యంలో విధులు నిర్వర్తించేవారు. ఆయనకు డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి రావడంతో బదిలీపై వెళ్తున్నారు. దీంతో ఆయనకు అనంతపురం జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాడిపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్‌బాషా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, పుట్లూరు పశువైద్యులు డాక్టర్ సువర్ణ, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ హరికృష్ణ, పుట్లూరు, యల్లనూరు పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

బదిలీ అయిన డాక్టర్ ఎన్.మల్లారెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

Before The Chairperson Cum Presiding Officer, Industrial Tribunal Cum Labour Court, Ananthapuramu

E.P.No:5/2017 in M.P.No:2/2010

Between:
S.Nagappa (died by L.Rs) S.Pushpalatha and Others ...Petitioners/D.Hrs

And

1.The Secretory Khadee Grameena Prarisramala Sangam, D.No:13/861, Railway Feeder Road, Ananthapuramu.
2.The Director A.P.Khadee Village Industries Commission, No:56-3-10A, 1st and 2nd Floor, Raminenivari Veedhi, Patamata, Vijayawada, Krishna Dist. ...Respondants/J.Drs

వేలం ప్రకటన

అర్జీ దారుడు తన ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు 04/10/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

The Property (House) Situated at Rayadurgam Municipal Area Ananthapuramu Dist Within The Following Description Ward No:10, D.No:10/157, **Boundaries:East**:Houses, **West**:Rastha, **South**:Houses, **North**:Prasanna Venkateswara Swamy Road,
D.Hr Value:Rs:10,00,000/-
Ameena Value:Rs:50,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వై.రామలింగారెడ్డి,
అడ్వకేటు, అనంతపురం.సెల్:9440095089

In The Court of The IInd Addl.Junior Civil Judge, Ananthapuram

O.S.No:326/2023

Between:
State Bank of India, Tilak Road Branch, Ananthapuramu ...Plaintiff

And

Srilakshmi Prasanna Mahila Podupu Sangham, by its President K.Usha Rani and others ...Defendants

Notice To Defendant No:1,2,3,4,5,6,7,8,9 and 10

D1:Sree Lakshmi Prasanna Mahila Podupu Sangham, By its president K.Usha Rani W/o K.Ravi Kumar, D.No:28-4-602, Driver's Colony, Ananthapuramu.
D2:Sree Lakshmi Prasanna Mahila Podupu Sangham, By its Secretary N.S.Vijayalakshmi W/o Late N.S.Nagaraju, D.No:28-4-603, Driver's Colony, Ananthapuramu.
D3:M.Jahara W/o M.Abdul Khalam, Muslim, 47 years, House wife, D.No:28-1-617, Driver's Colony Anantapuramu.
D4:R.Nagamani W/o R.Babunaidu, D.No:28-4-602-A, Driver's Colony Anantapuramu.
D5:S.Tejaswani W/o S.Hari, D.No:28- 4-621-B, Driver's Colony, Anantapuramu,
D6:K.Kamalamma W/o Thangappa Pillai, D.No:28-4-600-B, Driver's Colony, Anantapuramu.
D7:A.Mosina W/o A.Shaikshavali, D.No:28-460-1-1A, Driver's colony, Anantapuramu,
D8:Y.Fharidha W/o Y.Fayaz, D.No:28-1-602, Driver's colony, Anantapuramu,
D9:Y.Shyalama W/o Late Nallappa, D.No:28-1-602, Driver's colony, Anantapuramu.
D10:Y.Mubeena W/o M.Mahammad, D.No:28-1-667, Driver's Colony, Anantapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 15/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.SURESH KUMAR, Advocate,
Ananthapuramu.Cell:9440204098

In The Court of The Prl.District Judge, Ananthapuram

G.W.O.P.No:51/2024

(In The Matter of Property relating to the minor Kapu Tharun @ Tharun Kumar)

Between:
Kapu Lakshmi W/o Late Kapu Ajjaiah, R/at D.No:4-46,Yarrampalli Village, Bhupasamudram Post, Gummagatta Mandal, Ananthapuramu ...Petitioner

And

Nil ...Respondant

ప్రకటన

ఇందుమూలముగా యవన్మందికి తెలియచేయడమేమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన Kapu Tharun @ Tharun Kumar సంబంధించిన ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీ దాఖలు చేసి యున్నారు. సదరి కేసు 04/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE

Property situated in the RD of Anantapuramu SRD of Rayadurg and within the village and panchayat limits of Bhupasamudram and Gummagatta mandal; Babu.Viv: Govt.Dry; Sy.No:346-A; Ac.3.97 cents out of it Ac.0.51 cents; Bounded by: East-Land of Mondi Chandranna; West-Land of A.Gangi Reddy; North-Cheruvu Kaluva; South-Land of A.Manju;

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.SURESH KUMAR, Advocate,
Ananthapuramu.Cell:9440204098

In The Court of The Hon'ble Senior Civil Judge, Dharmavaram

I.A.No:164/2022 in A.S.No:Nil/2022

Between:
K.Narayanamma (Died Rep by L.Rs 2 to5) K.Venkata Reddy and Others ...Appellants/ Plaintiffs

And

C.Naveena ...Respondant/Defendant

Notice to Respondant

To,
C.Naveena W/o C.Madhusudhana Reddy, R/at D.No:3/26-A, LIC Colony, JNTU Road, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో అప్పీలులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 20/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
K.SURYA PRAKASH RAO,
M.P.SUBBA RAO,
Advocates, Dharmavaram.